సబ్సిడీపై పెద్ద జనుము, జీలుగు విత్తనాల పంపిణీ

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలో గురువారం అగ్రోస్ రైతు సేవా కేంద్రంలో సబ్సిడీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి మాట్లాడుతూ అగ్రోస్ రైతు సేవా కేంద్రం లో జీలుగు, పెద్ద జనుము విత్తనాలు అందు బాటులో ఉన్నాయన్నారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్ పుస్తకంల జిరాక్స్ పత్రిని, ఫోన్ నంబర్‌లతో వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్ద వివరాలను నమోదు చేసుకుని పర్మిట్ కాపీ తీసుకోవాలని తెలిపారు. ఈ విత్తనాలు ప్రభుత్వం తరపున 60 శాతం సబ్సిడీపై అందిస్తున్నారని, రైతు తన వాటాగా 40 శాతం డబ్బులు చెళ్ళించాలని తెలిపారు. జీలుగ విత్తనాల 30 కిలోల బస్తా రూ 1116 గా పెద్ద జనుములు 40 కిలోల బస్తా రూ 1448 చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారిణిలు విజ్రుంభన, దివ్య, రైతులు పాల్గొన్నారు.

గాలి వాన బీభత్సం..

విరిగిన చెట్లు, నేలకొరిగిన విద్యుత్ పోల్స్

నవతెలంగాణ-పాపన్నపేట



గాలివాన బీభత్సానికి మండలంలోని ఎల్లాపూర్, పొడ్చన్ పల్లి, లక్ష్మి నగర్, కొత్తపల్లి,యూసుఫ్ పేట్, కుర్తివాడ తదితర గ్రామాలలో గురువారం సాయంత్రం ఈదురు గాలిలతో కూడిన వర్షానికి మెదక్ బొడ్మెట్ పల్లి రహదారిపై భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక్కడి వాహనాలు అక్కడ ఆగిపోయి కిలోమీటర్ల కొద్ది వాహనాలు నిలిచాయి. భయం భయంతో విద్యుత్ తీగలపై నుండి వాహనాలు నడిపారు. వృక్షాలు విరిగి విద్యుత్ స్తంభాలపై పడడంతో విద్యుత్ స్తంభాలు ముక్కలు ముక్కలై దర్శనమిచ్చాయి. ఈ వర్షంతో గ్రామాల్లో విద్యుత్ నిలిచిపోయింది. ఈ గ్రామాలు రాత్రంతా కరెంటు ఉండే పరిస్థితి లేదు.

లక్ష మెజార్టీతో నీలం మధు విజయం ఖాయం

నవతెలంగాణ-కౌడిపల్లి



లక్ష మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు విజయం ఖాయమని కాంగ్రెస్ యువ నాయ కులు చల్ల భైరవ్ పేర్కొన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీలు గత పది సంవత్సరాలలో రాష్ట్రానికి ప్రత్యేక నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఢిల్లీలో దోస్తులని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అదే విధంగా ప్రజాపాలనలతో దరఖాస్తు స్వీకరిం చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. బీజేపీ దేశంలో అధికారంలో ఉన్న సామాన్య ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. గతంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలో ఉన్నప్పుడు చట్టబద్ధతతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథ కాన్ని తీసుకొచ్చి నిరుపేదలకు ఉపాధి కల్పించిందని ఆయన గుర్తు చేశా రు. ప్రస్తుత ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు రూ.400ల కూలీ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టా రన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రోస్, ఫర్టిలైజర్ల షాపుల దగ్గర బీఆర్ఎస్ కార్యకర్తలతో విత్తనాల కొరత ఉన్నట్లు సృష్టించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు. త్వరలో బీఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.

మండలంలో నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కరెంటును నిలిపివేస్తున్నట్లు ఏఈ గణేష్ తెలిపారు. మండలంలోని గ్రామాలలో కరెంటు మరమ్మత్తుల వలన విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు వారు తెలిపారు. నిజాంపేట మండల ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరిచాలని ఆయన కోరారు.

జీవితంపై విరక్తి చెంది యువకుడు మృతి



నవతెలంగాణ-హవేలీఘనపూర్

జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. హవేలీ ఘనపూర్ ఏఎస్ఐ రాజు తెలిపిన వివ రాల ప్రకారం మండలంలోని బోగడ భూపతి పూర్ గ్రామానికి చెందిన మంగలి యాదగిరి 26 మృతి చెందాడు. ఇంట్లో ఎవరు లేని సమ యంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి శవాన్ని తరలించారు.



ఆగ్రోస్ కేంద్రంలో జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-టేక్మాల్

మండలంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో 300 సంచుల జీలుగా విత్తనాలు అందుబాటులో ఉంచి రైతులకు సరఫరా చేయడం జరుగుతుందని శంకరంపేట ఏడిఏ రాంప్రసాద్ తెలిపారు. సాయంత్రం వరకు 400-500 సంచుల జీలుగా అందుబాటులో ఉన్నాయని, రైతులెవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. కావున రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ తీసుకు వచ్చి జీలుగ విత్తనాలు పొందాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో ఈ నెల 24వ తేదిన విద్యుత్ అంతరాయం ఉంటు ందని నార్సింగి సెక్షన్ విద్యుత్ శాఖ ఏ.ఈ సీహెచ్ స్వామి తెలిపారు. సబ్ స్టేషన్‌లో మరమ్మతులు నిర్వ హించనున్నారని తెలిపారు. మర మ్మత్తుల కారణంగా ఉదయం 9 గం నుంచి మధ్యాహ్న 12 గం వర కు నార్సింగి, బోనాల, చిట్టోజి పల్లి, జప్తిశివనూర్ సబ్ స్టేషన్‌ల పరి ధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియో గదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



నిరుపేద అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-వెల్దుర్తి

ఓ నిరుపేద అంత్యక్రియలకు బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు రంగారెడ్డి రూ.15 వేల ఆర్థిక సాయం అంద జేశారు. మండలం లోని నెల్లూరు గ్రామానికి చెందిన పిట్ల పోచయ్య (42) ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకొని మృతి చెందారు. మృతుని కుటుం బానికి అంత్యక్రియలు నిర్వ హి ంచేందుకు డబ్బులు లేకపో వడంతో విషయం తెలుసు కొని చలించిన రంగారెడ్డి తన వంతు సహా యంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.15 వేలను మృతుని భార్య శ్యామలకు అందజేశారు.

నేటి నుంచే.. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- మెదక్ జిల్లాలో 22 పరీక్ష కేంద్రాలు
- జనరల్ విభాగంలో 5,822
- ఒకేషనల్ విభాగంలో 288 మంది విద్యార్థులు
- గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ

నవతెలంగాణ-మెదక్



(ఫైల్)

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 24 శుక్రవారం నుంచి జూన్ 1వ తేదీ వరకు జరగ నున్నాయి. ప్రతి రోజు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు పరీ క్షలు జరుగనున్నాయి. మెదక్ జిల్లా వ్యాప్తంగా 22 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, జనరల్ విభాగంలో 5,822 మంది, ఒకేషనల్ విభాగంలో 288 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్షల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హైపవర్ కమిటీతో పాటు జిల్లా పర్యవేక్షణ కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు.

గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

- సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి



ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందే 8 గంటల వరకు కేంద్రాలకు చేరుకోవాలి. ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు విద్యా ర్థులకు హాల్ టికెట్స్ జారీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలుంటాయి. విద్యార్థులు తమ హాల్ టికెట్స్ నెట్ సెంటర్ నుండి పొందవచ్చు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరు కావాలి. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ చేతి గడియారాలు, మొబైల్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతి లేదు. పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలుంటే జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాల యం హెల్ప్‌లైన్ కంట్రోల్ రూమ్‌నెంబర్ 9603615652, 76710333232 సంప్రదించాలి. అలాగే ఇంటర్ పరీక్షలలో ఒత్తిడిని ఎదుర్కోవడానికి టెలి మానస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 14416 లేదా 180091441655 కి కాల్ చేసి మానసిక నిపుణుల ద్వారా కౌన్సిలింగ్ పొందవచ్చు.



ఘనంగా ఆంజనేయ స్వామి పడిపూజ

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు శ్రావణ్ కుమార్ స్వగృహంలో భక్తిశ్రద్ధలతో గురువారం ఆంజనేయ స్వామి పడిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి నరసాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని అప్పుడే మానసిక ప్రశాంతత కలుగుతుందని సూచించారు. ఆంజనేయస్వామి కృపతో ప్రజలు ఆరోగ్యంగా సుఖసంతోషాలతో ఉండాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే మండలంలోని శెట్టిపల్లికలాం గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసీ రమేష్ గౌడ్, వెల్దుర్తి ఎంపీటీసీ మోహన్ రెడ్డి, పడిగ నరసింహులు, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, తదితరులు ఉన్నారు.



త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు
- ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
- నెలాఖరి వరకు ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేస్తాం
- రైతుల అధైర్య పడొద్దు అండగా ఉంటం

నవతెలంగాణ -పాపన్నపేట

పాపన్నపేట మండలంలోని కొడపాక గ్రామంలో దాన్యం కొనుగోలు సెంటర్‌ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొలుగోలులో రైతుల అధైర్య పడద్దని రైతులకు అండగా ఉంటామని, ధాన్యం చివరి గింజ వరకు కొంటామని, జిల్లాలో ధాన్యం సేకరణ ఈనెల ఆఖరి వరకు పూర్తి చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలులో రవాణా కోసం ఇతర జిల్లాల నుంచి అదనపు వాహనాలు తెప్పించామని, అదనపు వాహనాలలో లోడింగ్ నడుస్తుందన్నారు. దళారులను నమ్మొద్దని, కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యం కల్పించామన్నారు.కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జిల్లాకే ఆదర్శం

- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా పదో తరగతిలో ఫలితాలు
- ఉపాధ్యాయుల కృషి హర్షణీయం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-మెదక్



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను చాటి మంచి ర్యాంకులు సాధించడం జిల్లాకే గర్వకారణమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్ హాల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి పదో తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందన సన్మాన సభ నిర్వహించి, కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నట్లు తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సుమారు 400 మంది ఉత్తమ ఫలితాలు సాధించి మెదక్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మంచి పొజిషన్లో నిలబడడం గర్వకారణం అని వివరించారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా యంత్రాంగం తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉపాధ్యాయుల గుణాత్మక విద్య వల్లే ఇది సాధ్యపడిందన్నారు. విద్యార్థులకు పదో తరగతి ఓ తొలి మెట్టులాంటిదని, వారి బంగారు భవిష్యత్‌కు దశ, దిశను నిర్దేశించేది పదో తరగతి అని తెలిపారు. పదిలో మంచి ప్రతిభ కనబర్చితే విద్యార్థుల భవిష్యత్ బంగారు బాట పడుతోందన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడమంటే అనుకున్నంత సులువు కాదని, దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు వినూత్న తరహాలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యను అందించడం గర్వకా రణమని చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఒక ప్రణాళికలను సిద్ధం చేసుకొని ముందుకు సాగుతూ విద్యార్థులను చదివించారన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ సాధించడమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకెళ్లి రోజు వారిగా సబ్జెక్ట్ స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థుల సందేహాలను తీర్చి ఎలా రాస్తే మార్కులు ఎక్కువగా వస్తాయి, ఎలా చదవాలనే టిప్స్‌ను వివరిస్తూ పరీక్షలకు సిద్ధం చేయడం వల్ల వందశాతం ఉత్తీర్ణత, 10 జీపీఏ సాధించారన్నారు. ఉన్నత విద్యలోకి ప్రవేశించేందుకు ఇంటర్మీడియట్ వైపు మొగ్గు చూపుతారన్నారు. ఎందుకంటే ఉన్నత విద్యారంగానికి ఇది 'గేట్ వే' లాంటిదన్నారు. విద్యార్థి అభిరుచి, సామర్థ్యం రెండింటినీ దృష్టిలో పెట్టుకుని ఏ గ్రూపులో చేరాలనే విషయమై తల్లి దండ్రులు సలహా ఇవ్వాలన్నారు. విద్యకు వారధిలాంటి ఇంటర్మీడియట్‌లో గ్రూపును ఎంచుకోవడమే అత్యంత కీలకమైన అంశమని తెలిపారు. ఈ గ్రూపుమీదే మిగిలిన ఉన్నత విద్య అంతా ఆధారపడి ఉంటుందని, విద్యార్థి కెరీర్‌ను నిర్దేశించే కీలకమైన మలుపు ఈ కోర్సే అని చెప్పారు. అం దుకే కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ తర్వాత ఎవరెవరు ఏ సబ్జెక్టు తీసుకొని ఏ రంగంలో రాణించగలుగుతారని విద్యార్థినీ విద్యా ర్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇంజ నీర్స్, డాక్టర్స్, టీచర్స్, ఐఏఎస్ చదువుతామని విద్యార్థులు తమ అభిప్రాయాలను ముక్తకంఠంతో చెప్పడంతో కలెక్టర్ అభినందించారు. అనంతరం 10/10, 9.8, 9.5 సాధిం చిన విద్యార్థులను మెమొంటో సర్టిఫికెట్లతో సన్మానించారు.

విద్యార్థులను సన్మానించిన కలెక్టర్

సరస్వతి (చెగుంట బాలికల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్), అక్షిత(చేగుంట మోడల్ స్కూల్), పావని (చెగుంట మోడల్ స్కూల్), శ్రీవాణి (హవేలీఘనపూర్ మహాత్మ జ్యోతి బాపులే స్కూల్), శ్రీనిధి (హవేలీఘనపూర్ మహాత్మ జ్యోతి బాపులె స్కూల్), నందిని(రంగంపేట గ్రామం కొల్చారం మండలం ప్రభుత్వ పాఠశాల), శరణ్య (మెదక్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్), జయశ్రీ (తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్), శిరీష(తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్), కార్తీక (తూప్రాన్ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్), సాత్విక శంకరంపేట్(ఆర్)(మోడల్ స్కూల్), షేఖ్ అమిన(గోమరం గ్రామం, శివంపేట్ మండలం ప్రభుత్వ పాఠశాల), కీర్తన(తూప్రాన్ మహాత్మ జ్యోతి బ్యాపులే స్కూల్), స్నేహ(తూప్రాన్ మహాత్మ జ్యోతి బాపులె స్కూల్), నందిని (వెల్దుర్తి మహాత్మ జ్యోతి భాపులే స్కూల్), మౌనిక (వెల్దుర్తి మహాత్మ జ్యోతి బాపులె స్కూల్), వినయశ్రీ(తూప్రాన్ ప్రభుత్వ బాలికల స్కూల్) 10/10 ర్యాంకులు సాధించిన విద్యార్థులను మెమొంటోలు సర్టిఫికెట్లతో కలెక్టర్ అభినం దించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత కళాశాల ప్రిన్సిపల్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం

- పెండింగ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి
- జిల్లా ఎస్పీ బాలస్వామి

నవతెలంగాణ-మెదక్



రాజీమార్గమే రాజమార్గమని, పెండింగ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ బి. బాలస్వామి పేర్కొన్నారు. గురువారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా సిబ్బందితో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జూన్ 8వ తేదీన మేగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడే అవకాశం ఉన్న కేసులను ఎక్కువ సంఖ్యలో రాజీ పడేటట్లు సిబ్బంది కృషి చేసి ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ అయ్యేటట్లు చూడాలన్నారు. అలాగే కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూల ంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని తెలి పారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ వ్యాలి, ఏఏ అంశాలు క్రోడీకరించాలి తదితర అంశాల గురి ంచి వివరించారు. ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరి తగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేది ంచాలని, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయో గించాలని, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని, ఛాలెంజ్ గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. మిస్సింగ్ కేసులను త్వరగా చేదించాలన్నారు. సైబర్ క్రైమ్ కేసుల వివరాలు, రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్ టీమ్, స్టేషన్ రైటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి యొక్క పనితనాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సిసి కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో ఆయా గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. అలాగే సిసి కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లోని ప్రదాన కూడల్ల లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ డిఎస్పీ డా. రాజేష్, సైబర్ క్రైమ్ డిఎస్పీ సుభాష్ చంద్ర బోస్, ఎస్బి సిఐ సందీప్ రెడ్డి, డిసిఆర్బి సిఐ మధుసూదన్ గౌడ్, జిల్లా సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ-నార్సింగి



శాసన సభ ఎన్నికల గ్యారెంటీ కార్డులో "వరిపంటకు" రూ.500 బోనస్ అని ప్రకటించి ఇప్పుడు "సన్న వడ్లకే" బోనస్ అని బోగస్ మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని, ఎన్నికల ప్రచారంలో "వరిపంటకు" అని ఊదరగొట్టి ఇప్పుడు "సన్నవడ్లకే" బోనస్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందని జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి మండి పడ్డారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నిన్న మొన్నటి దాకా సాగునీరు ఇవ్వక రైతులకు చావగొట్టారని, ఆరుగాలం కష్టపడి ప్రతికూల పరిస్థితిలో కూడా ఎలాగోలా పండించిన ధాన్యాన్ని కొనకుండా అకాల వర్షాల పాలు చేసి అన్న దాతలకు ఆగం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రైతులకు డిసెంబర్ 9 నాడే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, నేడు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వ బోగస్ విధానాన్ని బయట పెట్టిందన్నారు. ఓట్ల నాడు ఒకమాట, నాట్ల నాడు మరోమాట చెప్పడమే కాంగ్రెస్ నైజమని, పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు డబ్బాలో పడగానే, నాలుగు కోట్ల రాష్ట్ర ప్రజల సాక్షిగా తన నిజస్వరూపాన్ని కాంగ్రెస్ పార్టీ బయటపెట్టిందని, కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు రైతుల గొంతు కోసిన కాంగ్రెస్ సర్కారును అన్నదాతలు ఇక వదిలిపెట్టరన్నారు. ప్రచారంలో ప్రతి క్వింటాలుకు అని ఊదరగొట్టి, ప్రభుత్వంలోకి రాగానే మాట మారుస్తారా అని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించాలని, లేక పోతే తాము ఊరుకోబోమని, రైతులు, ప్రజలతో కలిసి ప్రభుత్వ తీరుపై నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

- మెదక్‌లో 4 పరీక్ష కేంద్రాలు
- పరీక్ష రాయనున్న1,573 మందివిద్యార్థులు
- అమలులో నిమిషం నిబంధన
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

నవతెలంగాణ-మెదక్

పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్ష ఈనెల 24న శుక్రవారం జరుగనుంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు పరీక్ష జరగనుండగా, నిమిషం నిబంధన అమలులో ఉంది. మెదక్ పట్టణంలో పరీక్ష నిర్వహణ కోసం మొత్తం 4 కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 1,573 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మెదక్ ప్రభుత్వ బాలికల పాఠశాల బ్రాహ్మణవాడలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 300 మంది, మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హౌసింగ్ బోర్డ్ కాలనీలోని కేంద్రంలో 600 మంది, సిద్ధార్థ ఆదర్శ జూనియర్ కళాశాల బ్రాహ్మణవాడలోని కేంద్రంలో 273 మంది, సిద్ధార్థ మోడల్ హై స్కూల్, వెంకట్రావునగర్ కాలనీలోని కేంద్రంలో 400 మంది చొప్పున మొత్తం 1,573 మంది విద్యార్థులు పాలిసెట్ పరీక్ష రాయనున్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అమమతి లేదు.

సమయానికి పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలి

పాలీసెట్ ప్రవేశ పరీక్షకు నిమిషం నిబంధన అమలులో ఉన్నందున విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రంలోకి చేరుకోవాలి. జిల్లా కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 1,573 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష కొనసాగనుంది. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము.

- సువర్ణలత, మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్

మాడాపూర్‌లలో రెండు నెలలుగా మంచినీటి ఎద్దడి

- పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి
- గ్రామస్తుల ఆవేదన

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని మాడాపూర్ గ్రామంలో రెండు నెలల నుంచి మంచినీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాల యం ముందు వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామం లో మంచినీటి ట్యాంకుకు సరఫరా అయ్యే బోరు గత రెండు నెలలుగా చెడిపోవడంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. రెండు నెలలుగా పంచాయతీ కార్యదర్శికి, స్పెషల్ ఆఫీసర్‌కు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. మంచినీటి కోసం వ్యవసాయ బోర్ల వద్దకు చిన్న పెద్దలందరం బిందెలతో పరుగులు తీస్తు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పై అధికారు లు కలగజేసుకొని మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కిష్టయ్య, సంజీవ్, మహేందర్, నర్సింలు, లింగయ్య, కిష్టయ్య ప్రభాకర్, బ్యాగర్ కిష్టయ్య తదితరులున్నారు.

నేటి నుంచి భద్రకాళీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-టేక్మాల్

మండల పరిధిలోని బొడ మట్పల్లి గ్రామ శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్స వాలు ఈనెల 24వ తేది నుంచి మే 31వ తేది వరకు జరుపనున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ ఉప్పు బస్వరాజ్ పాటిల్ తెలిపారు. 24వ తేదిన అగ్ని గుండాలు, 25న శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వాముల కళ్యాణోత్సవం, 26వ తేదిన గ్రామ దేవతలకు బోనాలు, 27 వతేదిన బండ్లు, 28 తేదిన కుస్తీలు, 29 రథోత్సవం, 30 తేదిన లంకదహనం, 31 వతేదిన పాచి బండ్లు తిరుగుట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హజరై జాతర మహోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.



నవతెలంగాణ
2
సంగారెడ్డి
శుక్రవారం | 24 మే 2024 | www.navatelangana.com

వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని జూకల్ గ్రామలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ అనుదీప్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాం రావులు గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వడ్ల కొనుగోలు చేయా లన్నారు. రైతులను ఎట్టి పరిస్థితు ల్లోనూ ఇబ్బంది పెట్టొద్దన్నారు. అనంత రం వడ్లను సక్రమంగా కొనుగోలు చేస్తున్నారా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా బుద్ధ జయంతి



నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక సమతా సైనికుల ఆధ్వర్యంలో బుద్ధ జయంతిని గురు వారం ఘనంగా నిర్వహించారు. బౌద్ధ విహార్‌లో పూజా కార్యక్రమాలు నిర్వహించి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఈ మే నెల మాసంలో వైశాఖ పౌర్ణమి రోజునే సిద్ధార్థ గౌతముడు జన్మించారు. అందుకే వైశాఖ పౌర్ణమి రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బౌద్ధులు బుద్ధ జయంతి జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలోవక్తలు రాంచందర్, భీమ్, వంశీ, మొగులయ్య, గౌతమ్, శ్రీనివాస్, రాజు, రాములు, నర్సింలు, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సతీమణి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

స్థానిక ఎమ్మెల్యే సతీమణి అనుపమరెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వాస్పత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెను మహిళ కార్యకర్తలు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు న్యాల్‌కల్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

న్యాల్‌కల్ సబ్‌స్టేషన్ ఫిడర్ పరిధిలో గల గ్రామాలకు నేడు(శుక్రవారం) విద్యుత్ సరఫరాలలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ అర్జున్ తెలిపారు. మరమ్మతుల కారణంగా నేటి ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండబోదన్నారు. కాబట్టి ప్రజలు సహకరించాలని కోరారు.

పామ్ అయిల్ సాగుపై నేడు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మనూర్

మనూర్ రైతు వేదికలో గోద్రెజ్ కంపెనీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నేడు(శుక్రవారం) సమావేశం ఏర్పాటు చేసి రైతులకు పామ్ ఆయిల్ పంట సాగుపై అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా పుల్కుర్తి క్లస్టర్ వ్యవసాయ అధికారి మహేష్ మాట్లా డుతూ.. పామ్ ఆయిల్ సాగుతో మంచి లాభాలు ఉంటాయన్నారు. ఈ పంట సాగు విధానంపై సూచనలు, సలహాలు తెల్సుకోవడానికి ఆసక్తి గల రైతులు సమావేశానికి హాజరుకావాలన్నారు.

60 శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

రైతులకు 60శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలు మండల సహకార సంఘం కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం 2024కు గాను క్వింటాల్ పూర్తి ధర రూ.9300 కాగా 60శాతం సబ్సిడీ అంటే రూ.5800 పోను రైతు చెల్లించాల్సింది కేవలం రూ.3720 మాత్రమే అన్నారు. అలాగే 30 కేజీ బ్యాగుకు రూ.1116 చెల్లించాలన్నారు. కావాల్సిన రైతులు భూమి పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ తీసుకొని గుమ్మడిదల వ్యవసాయ సహకార సంఘం వద్దకు రావాలని సూచించారు. ఒక బస్తా 2 ఎకరాలుకు సరిపోతుందన్నారు. ప్రస్తుతం 116 బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు.

రేపు ఎన్పీఆర్డీ జిల్లా కమిటీ సమావేశం

నవతెలంగాణ-సంగారెడ్డి

ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం రేపు(శనివారం) ఉదయం 10.30 గంటలకు స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించనున్నట్టు జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.మాణిక్యం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.బస్వారాజు, టి.గోపాల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.మల్లేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పెన్షన్స్, సదరం క్యాంప్లో సమస్యలు, బ్యాంక్ రుణాలు,సహాయ పరికరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు, ప్రభుత్వ పథకాలు వికలాంగులకు అందచేయడంలో వస్తున్న సమస్యలు, వికలాంగులపై జరుగుతున్న వేధింపులు, బ్యాక్ లాక్ పోస్టుల భర్తీ, స్వయం ఉపాధి సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. కావున జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు తప్పకుండ హాజరుకావాలన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య, కేంద్ర కమిటీ సభ్యురాలు సాయమ్మ హాజరు అవుతున్నారన్నారు.



గాయపడిన బాలిక వైద్య చికిత్సకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్‌లో నివసిస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన సంజయ్ శర్మ కుమార్తె(9) రెండ్రోజుల క్రితం వేడిగా ఉన్న పప్పు మీద పడడంతో తీవ్రంగా గాయపడింది. అయితే వారిది పేద కుటుంబం కావడంతో.. డబ్బుల్లేక చికిత్స చేయించలేదు. ఈ విషయాన్ని స్థానికులు బొల్లారం బీజేపీ టౌన్ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి చిన్నారిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంబులెన్స్‌కి ఫోన్ చేసి గాంధీ హాస్పిటల్‌కి తరలించారు. హాస్పిటల్ వైద్య చికిత్స కోసం రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. దీంతో కాలనీ వాసులు ఆనంద్ కృష్ణారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కులమతాలతో సంబంధం లేకుండా.. సమాజ సేవ చేస్తున్నట్టు చెప్పారు.

రోడ్డు నిబంధనలు పాటించకుంటే జరిమానా

నవతెలంగాణ-న్యాల్‌కల్

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానా కూడా విధిస్తామని హద్నూర్ ఎస్ఐ రాము నాయుడు హెచ్చ రించారు. ముంగి చౌరస్తాలో సిబ్బం దితో కలిసి గురువారం వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రమాదాలు జరగకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని.. హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు.

బీజేపీ జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్‌గా జగన్నాథ్



నవతెలంగాణ-జహీరాబాద్

బీజేపీ జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్‌గా జగన్నాథ్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా జగన్నాథ్ మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి నియమించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల.ప్రేమేందర్ రెడ్డి, బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, బీజేపీ జహీరా బాద్ పార్లమెంట్ అభ్యర్థి బి బి పాటిల్, పార్లమెంట్ ప్రభారి శ్రీ గంగారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రవికుమార్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జైపాల్‌రెడ్డి, మొగుడంపల్లి జెడ్పీటీసీ విజయ మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

బీమా అందాలంటే పంట వివరాలు తప్పనిసరి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, పంట బీమా రైతు చేతికి అందాలంటే రైతు ఏ పంట పండిస్తున్నాడనే వివరాలు పక్కాగా నమోదైవుండాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లా వ్యవసాయశాఖలోని సహాయసంచాలకులు, మండల వ్యవసాయా ధికారులు, ఉద్యాన శాఖఅధికారులు, ప్రణాళికశాఖ అధికారులు, అభ్యుదయ రైతులకు గురువారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యవసాయ శాఖ సంచాలకులు (డైరెక్టర్) గోపి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు (డైరెక్టర్) గోపి మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటనష్టం జరిగిన ప్పుడు రైతును ఆర్థికంగా ఆదుకొనుటకు పంటల బీమాపథకం 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వానకాలం 2024 నుండి పీఎంఎఫ్‌బివై స్కీమ్ లో నిర్ణయించిందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' ద్వారా పంట బీమా రైతు చేతికి అందాలంటే రైతు ఏ పంట పండిస్తున్నాడనే వివరాలు పక్కాగా నమోదైవుండాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రయోజనాలు గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఏఈఓల సమన్వయంతో రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ వర్క్‌షాప్‌లో యూనివర్సల్ కవరేజ్.. ఎంపిక చేయబడిన ఏరియాల్లోని అన్నిఎంపిక చేయబడిన పంటలకు, పంటల భీమా పథకం వర్తిపచేయడం, రైతులకు ఉచితం:రైతుల ప్రీమియం వాటాను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, సాంకేతికత ఆధారిత నమోదు.. నమోదు సమయం నుండి దిగుబడి అంచనా, పంట నష్టం అంచనా, క్లయిమ్స్ పరిష్కారం సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ ద్వారా అవగాహన కల్పించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లా వ్యవసాయాధికారులు నరసింహారావు, శివప్రసాద్, గోవింద్, సీపీఓ లు బాలశౌరి, చంద్రశేఖర్ రాజు, మాన్య, ఉద్యానశాఖఅధికారులు సోమేశ్వర్ రావు, నర్సయ్య, ఆదర్శ రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్ఆర్ మూవీ జంక్షన్ బ్యానర్ ఆవిష్కరణ

- అంచెలంచెలుగా ఎదిగిన సతీష్ రాజ్
- మురళి మోహన్, శేఖర్ మాస్టర్, ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ రాజ్, పట్నం మాణిక్యం చేతుల మీదుగా లోగో ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలుగు తెరపై ఇప్పటిదాకా పలువురు కొరియోగ్రాఫర్‌లు దర్శకులుగా మారారు. ప్రభుదేవా, లారెన్స్, విజయ్ బిన్నీ, గణేష్ మాస్టర్ లాంటి కొరియోగ్రాఫర్స్ దర్శకులుగా మారి భారీ సినిమాలు రూపొందించారు. ఈ ప్రముఖ కొరియోగ్రాఫర్స్ బాటలోనే మరో కొరియోగ్రాఫర్ సతీష్ రాజ్ కూడా చేరబోతున్నారు. ఈనేపథ్యంలోనే ఎస్ ఆర్ మూవీ జంక్షన్ పేరుతో ఓ బ్యానర్ ను స్థాపించారు. ఈ బ్యానర్ లోగోను ప్రముఖ నటులు మురళి మోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సతీష్ రాజ్ స్వయంగా సాయి బాబా భక్తుడు అవడంతో స్వీయ దర్శకత్వంలో సినిమా ప్రారంభించే తన ఇష్టదైవమైన సాయి బాబా కు అంకితం ఇవ్వాలే ఆశయంతో శ్రద్ధ సబూరి పేరుతో ఓ పాటను రూపొందించారన్నారు. ఈ పాటను ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్, విజయ్ బిన్నీ మాస్టర్, ఫిలిం ఛాంబర్ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ కలిసి ఆవిష్కరించారు. ఒక దర్శకుడు సినిమా మొత్తాన్ని మూడు గంటల్లో చూపిస్తే కేవలం మూడు నిమిషాల్లో కథ మొత్తం అర్థమయ్యేలా ఒక్క పాటలో చూపించగలిగిన దర్శకుడే కొరియోగ్రాఫర్ అని ఈ సందర్భంగా మురళి మోహన్ అన్నారు. సతీష్‌రాజ్ లాంటి కొరియోగ్రాఫర్లు దర్శకులుగా మారడం వల్ల చిత్రపరిశ్రమలో ఎంతో మంచి సినిమాలు వస్తాయని చెప్పారు. సినిమా ప్రారంభించే ముందు సాయి బాబాకు పాటను అంకితం ఇవ్వడం సతీష్‌రాజ్‌కు సినిమా పై ఉన్న పట్టుదలను తెలియజేస్తున్నదన్నారు. దర్శకుడిగా మారుతున్న సతీష్‌రాజ్‌ను మురళి మోహన్ అభినందించారు. ఫిలిం ఛాంబర్ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతీ కొరియోగ్రాఫర్ ఒక దర్శకుడేనని అన్నా రు. తెలుగు సినిమా పరిశ్రమలో ప్రతిభావంతులైన కొరియోగ్రాఫర్లు చాలా మంది ఉన్నారని, అనేక మంచి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అలాంటి అవకాశం ఇప్పుడు సతీష్‌రాజ్ మాస్టర్‌కు వచ్చిందని, ఆయనలో ఉన్న ప్రతిభ ఏంటో ఇప్పుడు దర్శకుడి రూపంలో చూడబోతున్నారన్నారు. సతీష్ రాజ్ మాస్టర్ దర్శకుడిగా మారడం తనకెంతో సంతోషంగా ఉందని ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ అన్నారు. కొరియోగ్రాఫర్ గా సక్సెస్ ఫుల్ అయినా సతీష్ రాజ్ భవిష్యత్తులో దర్శకుడిగా కూడా సూపర్ సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని శేఖర్ మాస్టర్ చెప్పారు. కొరియోగ్రాఫర్ , దర్శకుడు విజయ్ బిన్నీ మాట్లాడుతూ సతీష్ రాజ్ కు తనకు ఎన్నో ఏళ్ళ అనుబంధం ఉందని, అన్ని విధాలుగా అనుభవం ఉన్న సతీష్ రాజ్ దర్శకుడిగా మారడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పుడు చేసిన సాయి బాబా పాటను చాలా గొప్పగా, అద్భుతంగా తీశారన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు, చరణ్ అర్జున్, దర్శకుడు చంద్రమహేశ్, మెదక్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, నటులు కాదంబరి కిరణ్, వినోద్ బాల, పలువురు కొరియోగ్రాఫర్లు, హీరోయిన్ శిరీష, నిర్మాత అర్చన తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ





నవతెలంగాణ జహీరాబాద్

రాష్ట్ర ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ ఫిలిండెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డిలు మంత్రిని ఆయన స్వగృహంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నారాయణఖేడ్ రూరల్ : రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డిలు మంత్రిని గురువారం హైదరాబాద్‌లో కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి.. పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జీతాలు అందక పస్తులుంటున్న ఉద్యోగులు

పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.. మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు పెండింగ్‌ఓ ఉన్న 3 నెలల వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డీఎంఎంహెచ్‌వో కార్యాలయంలో ఏవోకి గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. ఎన్‌హెచ్‌ఎం పరిధిలో పని చేస్తున్న ఏఎన్ఎం, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీ, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం గత 3 నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఉద్యోగులందరికీ మూడు నెలల వేతనం 7 నెలలు పీఆర్సీ, ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2018లో 510 జీ.వో.లో నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లోపనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ మేనేజర్, అకౌంటెంట్, ఎంఎన్ఓ, వాచ్ మెన్, స్వీపర్, బ్లాక్ లెవెల్ అకౌంటెంట్స్, బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాఫ్, ఎస్ఎన్‌సియూతో పాటు ఇతర ఉద్యోగులకు తక్కువ వేతనం వసున్నదన్నారు. వారందరూ కూడా 510 జీవోలో మిస్ అయినవాళ్ల అని.. ఆ ద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ వేతనం అమలు చేయాలన్నారు.మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలన్నారు. ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా ప్రక్షాళన చేసి రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పర్మనెంట్ చేయాలన్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు రాజు, కోశాధికారి ఇమ్రాన్,నాయకులువిజయ్ తదితరులు పాల్గొన్నారు.

అమీన్పూర్ పెద్దచెరువును పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని పెద్దచెరువు పరిసర ప్రాంతాలు, కుంటలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం తనిఖీ చేశారు. ఇటీవల పెద్దచెరువు జేఏసీ బృందం సభ్యులు కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో.. కలెక్టర్ వల్లూరు క్రాంతి మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ అధికారులతో కలిసి పెద్ద చెరువును పరిశీలించారు. పెద్ద చెరువులోకి మురుగునీరు కాలుష్యం నీరును వదలడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా చెరువులో చేరిన నీటిని తూము నుంచి విడుదల చేసేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తమ సమస్య పరిష్కారానికి కలెక్టర్ స్పందించిన తీరుపై జేఏసీ చైర్మన్ చిరునామా సత్యనారాయణ బృందం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కౌన్సిలర్లు, జేఏసీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పనులపై దృష్టి సారించాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

పల్లె ప్రకృతి వనం, స్మశానవాటిక, డంపింగ్ యార్డ్ , నర్సరీ మొక్కతోపాటుట గ్రామాల్లో పనులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించి దృష్టి పెట్టాలని ఇంచార్జ్ ఎంపీడీవో సురేష్ పంచాయతీ సెక్రటరీలకు సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పంచాయతీ పనులు నిర్లక్ష్యం చేయకుండా వర్షాకాలంలో నర్సరీ మొక్కలు పెంచే విధంగా దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగు నీటిపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రంగారావు, పంచాయతీ సెక్రెటరీలు ఉన్నారు.



ప్రభుత్వ కళాశాలల్లో అదనపు గ్రూపులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ కళాశాలలో అదనపు గ్రూపులు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ఐఓ జిల్లా అధికారి గోవిందరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో ఇంటర్ ప్రభుత్వ కళాశా ల లో చదువుతున్న పేద విద్యార్థులకు అదనపు గ్రూపులు లేక అనేక మంది ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ మాత్రం స్పందించకపోవడం చాలా దారుణమన్నారు. కొన్ని మండల కేంద్రాల్లో ప్రభుత్వ కళాశాలలో అద నపు గ్రూపులు లేక.. చదువుకోడానికి స్తోమత లేక ప్రైవేటు కళాశాలలో అడ్మిషన్ పొందలేక అనేకమంది పేద విద్యా ర్థు లు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పం దించి పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ కళాశాలలో అదనపు గ్రూపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో పెద్ద ఎత్తున పోరాటం నిర్వ హి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, గణేష్, జస్వంత్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADD DIST JUDGE: AT: SANGA REDDY
O. S. No. 80 OF 2021

Between
Mrs L.N. Premila W/o Late L.Narayan Goud ...Plaintiff

And

Mr A.Ramakrishna Goud and others ..Defendants

To,
D7 Mr Atmakur Akash Goud S/o Mr A.Vallab Das, aged 33 years, Occ;Business/o. H NO - 8-2-316 /7/A , Road no 14, Banjara Hills , Hyderabad -500034 , Telangana
D8 Mr Hohammed Salian Qureshi, S/o Mohd Kaseem Qureshi, aged 36 years,Occ: Busniess, R/o H.No.1-3-118/2, Khan Street, Zaheerabad, Sanga Reddy Dist -502220
D13 Mr. Syed Mohammed Ali S/o. Mr. Syed Asif Ali, aged 55, Years, Occ:Business R/o. 8-1-523/102, Brindavanam Colony, Tolichowki, Hyderabad

You are hereby informed that the above Plaintiff i.e Mrs L.N. Premila W/o Late L.Narayan Goud has filed the above suit for partition. The said case is posted 12.06.2024 for your appearance. Therefore, you are hereby called upon to appear before the court on 12.06.2024 at 10.30 am either in person or through an advocate, otherwise the matter will be decided ex-party

(By order of court)

G.Thirupathi Reddy
ADVOCATE
Flat No 105, Saiwaroop Apartments, Hyderguda, Hyderabad.
9440550848.

యూనిఫామ్స్ తయారీలో నాణ్యత పాటించాలి

- డీఆర్డీఓ జయదేవ్ ఆర్య హెచ్చరిక
- కుట్టు కేంద్రంలో యూనిఫామ్స్ పరిశీలన



నవతెలంగాణ-బెజ్జంకి

పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందదించే యూనిఫామ్స్ తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డీఆర్డీఓ జయదేవ్ జయదేవ్ ఆర్య ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ తయారీ కుట్టు కేంద్రాలను డీఆర్డీఓ అకస్మికంగా సందర్శించి యూనిఫామ్స్ తయారీ విధానాన్ని పరిశీలించారు. మండలంలోని 34 పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 2186 మంది విద్యార్థులకు ఒక్కొక్క జత యూనిఫామ్స్ అందించేలా ఎనిమిది మహిళ కుట్టు కేంద్రాల్లో తయారీ చేయడానికి అందించామని మరో జత అందించడానికి ప్రభుత్వం నుంచి వస్త్రం అందుబాటులోకి రాలేదని డీఆర్డీఓకు ఏపీఎం నర్సయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అంజయ్య, సీసీలు పాల్గొన్నారు.

ఆలయ పంచమ వార్షికోత్సవానికి రావాలని ఆహ్వానం

నవ తెలంగాణ -గజ్వేల్



గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పంచమ వార్షికోత్సవానికి రావాలని గజ్వేల్. సీఐ సైదాకు అహ్మదిపుర్ గౌడ సంఘం నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. గురువారం గజ్వేల్ పోలీస్ స్టేషన్లో అహ్మదిపుర్ గౌడ సంఘం నాయకులు ఈ నెల 26 నుంచి జరగనున్న వార్షికోత్సవానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో కొత్తపల్లి జగన్ గౌడ్, పాల రామ గౌడ్, పాల స్వామి గౌడ్, కొత్తపల్లి బాల్ రాజు గౌడ్, గౌడ సంఘం కమిటీలు పాల్గొన్నారు.

కేసీఆర్ మూలంగానే నిర్వాసితులకు నష్టం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్క రేగొండ గౌడ్

నవతెలంగాణ-గజ్వేల్



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మూలంగానే మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయం కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులు పూర్తిగా నష్టపోయారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్కా రేగొండ గౌడ్ అన్నారు. గురువారం ఆయన వ్యవసాయ పొలం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితులను నిండుగా ముంచింది కేసీఆర్ ఆయన అల్లుడు హరీష్ రావు అని విమర్శించారు. రెండు ప్రాజెక్టులకు నిర్వాసితులను నమ్మ బలికించిన ఎమ్మెల్సీ వెంకట్రామ్ రెడ్డి తిరిగి పార్లమెంటులో పోటీ చేయడం సిగ్గుచేటన్నారు. అయినా వెంకట్రామిరెడ్డికి మెదక్ పార్లమెంటు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, ఓటమి ఖాయమని ఆయన విమర్శించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గజ్వేల్ అభివృద్ధి చెందిందని తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో గజ్వేల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి తగిన నిధులు తీసుకొస్తారన్నారు. నిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీ విషయంలో కూడా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతారని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గజ్వేల్ పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత అర్హులైన పేదలందరికీ అందించేందుకు రెవెన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు నరసారెడ్డి మాట్లాడుతున్నట్లు ఆయన చెప్పారు. మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బీసీ నేత కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు విజయం ఖాయమని ఆయన చెప్పారు. లక్ష మెజార్టీతో నీలం మధు గెలుపొందుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మోచ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆవాలతో బుద్ధుని చిత్రం

నవ తెలంగాణ-గజ్వేల్



బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని బుద్ధుని చిత్రాన్ని ఆవాలతో అత్యద్భుతంగా రూపొందించి గురువారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ చిత్రాన్ని చిత్రీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెయ్యి యుద్ధాలు గెలవడం కంటే నిన్ను నువ్వు గెలవడం, నీ గురించి నువ్వు తెలుసుకోవడం ఎంతో అవసరం అన్న బుద్ధుని బోధనలు మనందరం తప్పక తెలుసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలన్నారు. విశ్వ మానవాలికి ప్రేమ తత్వాన్ని, అహింసను బోధించిన బోధనలు మనకు సదా ఆచరనీయమన్నారు.

సంతోషిమాత ఆలయంలో వనిత క్లబ్ పూజలు

నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్లో గురువారం వాసవి, వనిత క్లబ్ అధ్యక్షులు మర్యల అనితా ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా సంతోషి మాత ఆలయంలో ఉదయం గోపూజ, పౌర్ణమి పూజ అమ్మవారికి అలంకరణ నిర్వహించారు. అనంతరం రాజు పంతులు దంపతులకు శంకర్ పంతులు దంపతులకు నూతన వస్త్ర కుంభదానము వనిత క్లబ్ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు పంతులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన వాసవి వనితా క్లబ్ మహిళలు పరిషత్ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా గురువారం రోజున వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని వాసవి కన్యాకుమారి అర్చకులు గ్రామ పురోహితులు దంపతులకు పూజ ఊద కుంభదానము, వెంజమర పాద దానాలు చేశారు. వాసవి వనిత క్లబ్ ఈ మధ్యనే ప్రమాణ స్వీకారం చేశారు మొట్టమొదటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషమన్నారు. నేటి నుంచి అంచలంచలుగా సేవా కార్యక్రమాలు సామాజిక సేవ చేయడానికి ముందుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జనరల్ సెక్రెటరీ తెరల పద్మ కోశాధికారి మహంకాళి చంద్రకళ, పీఆర్వో జగ్గయ్య గారి లత, వాసవి వనిత క్లబ్ సభ్యులు వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్.వాసవి యూత్ క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్గల్



రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. హైదరాబాద్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఫోటోను బహుకరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు సల్మాన్, మహబూబ్, నందకుమార్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

రేణుక ఎల్లమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలో ప్రతి సంవత్సరం జరిగే రేణుక ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా గురువారం ఎల్లమ్మ తల్లికి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదంతో హుస్నాబాద్ పట్టణ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొంకటి నళిని దేవి, బొజు రమా దేవి, కొమటి స్వర్ణలత, పేరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్య, చిత్తారి పద్మ పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని వరదరాజపూర్ గ్రామంలోని రెండవ కంచిగా విరాజిల్లుతున్న వరదరాజస్వామి జాతరకు రావలసిందిగా బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఎ. రఘునందన్ రావుకు బీజేపీ నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. రఘునందన్రావును గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మర్కుక్ మండలంలోని వరదరాజుపూర్ గ్రామంలో ఈ నెల 25న జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ భునిలసమేత వరదరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా రథోత్సవ కార్యక్రమానికి రావాలని మర్కుక్ మండల బీజేపీ అధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండక బీజేపీ ఉపాధ్యక్షులు తాడురి మహేష్ గౌడ్, అంతని సురేష్,కొంతం కిషన్, బీజేపీ నాయకులు జాన్, నరేష్, మైసిగారి బాలకృష్ణ తదితరులున్నారు.

దొడ్డు ధాన్యానికి రూ 500 బోనస్ ఇవ్వాలి

నవతెలంగాణ -గజ్వేల్



రైతు అనే వ్యక్తి అన్ని పంటలు పండిస్తారని ఇది సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకోవాలని వ్యవసాయం మీద అవగాహన లేనివిధంగా మాట్లాడుతున్నారని మండల రైతు సమన్వ సమితి నాయకులు మాజీ సర్పంచ్ మద్దూర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఇంటిలో మాట్లాడుతూ రైతులు పంటలు పండించినప్పుడు అన్ని రకాల పంటలు పండిస్తారని దొడ్డు, సన్నరకం వరి ధాన్యాన్ని పండిస్తారని ముఖ్యమంత్రికి అవగాహన ఉండాలన్నారు. పంటలు పండించిన రైతుల్లో బోనస్ ఇవ్వడంలో వివక్ష చూపవద్దని ఆయన పేర్కొన్నారు. రైతులకు సన్నగింజలకు బోనస్ ఇస్తున్న ప్రభుత్వం దొడ్డు రకానికి ఎందుకు ఇవ్వదని ఆయన ప్రశ్నించారు. రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని ఆయన విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో పది సంవత్సరాలు తెలంగాణ రైతులను అన్ని విధాల ఆదుకున్నట్లు ఆయన గుర్తు చేశారు. కేసీఆర్, హరీశ్ రావు నాయకత్వంలో గజ్వేల్ ప్రాంత రైతులను అన్ని విధాల ఆదుకున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఇప్పటివరకు పెన్షన్ స్కీమ్ పెంచలేదన్నారు. మహిళలకు రూ 2500. ఇవ్వలేదన్నారు. తులం బంగారం, కళ్యాణ్ లక్ష్మి, చిన్నపిల్లల కేసీఆర్ కిట్ ఇతర స్కీములు అమలు చేయడం లేదన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అంతేనా

- నిలిచిపోయిన పనులు

నవ తెలంగాణ-గజ్వేల్



మునిసిపాలిటీని మురుగు రహిత మునిసిపాలిటీగా మార్చేందుకు గత ప్రభుత్వం తలపెట్టిన అంతర్గత మురుగు కాలువల నిర్మాణ పనుల కాంట్రాక్టర్ పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. మునిసిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలపడంలో భాగంగా చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం, గత ప్రభుత్వ పట్టింపులేని తనంతో మధ్యలోనే ఆగిపోయింది. 2021 చివరి నాటికి పూర్తి కావాల్సిన పనులు 2024 వచ్చినా పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. 2018 ఆగస్టు 1న రూ.99కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. 100 కిలోమీటర్ల మేర పైప్లైన్ నిర్మాణం పూర్తికాగా, మరో 40 కిలోమీటర్ల మేర పైప్లైన్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. గతంలో విడుదల చేసిన రూ.99కోట్లు సరిపోక పోవడం, చేసిన పనులకు సంబంధించిన నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ చేసేదేమీ లేక మధ్యంతరాన పనులను వదిలేశారు.

ఇప్పటివరకు కాలనీల్లో పూర్తిస్థాయి కనెక్షన్లు ఇవ్వకపోవడం.. మరో నెల రోజుల్లో వర్షాకాలం ముంచుకువచ్చే అవకాశాలు ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతేడాది లక్ష్మీప్రసన్ననగర్, సిరిఎస్వ్ కాలనీలో వర్షం దాటికి మురుగు నీరు చంబర్ల నుంచి బయటకు వచ్చింది. దీంతో రోడ్లన్నీ దుర్గంధంతో నిండిపోయాయి. మరోసారి వర్షాలు కురిస్తే ఇదే పరిస్థితి పునరావృతమయ్యే అవకాశాలున్నాయి. మునిసిపాలిటిలో వంద కిలోమీటర్ల మేర యూజీడీ నిర్మాణం చేపట్టగా వంద కిలోమీ టర్లలో 9వేల ఇళ్లకు కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు కేవలం 8,700 కనెక్షన్లు మాత్రమే ఇచ్చారు. మిగిలిన కనెక్షన్లు ఇవ్వకపోవడంతో ప్రజలు కనెక్షన్లు ఎప్పుడు ఇస్తారా అని ఎదురుచూస్తున్నారు. ఈ విషయమై స్థానిక కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారుల చుట్టూ కాంట్రాక్టర్ తిరుగుతున్నారు.



విలీన గ్రామాల్లో కానరాని యూజీడీ

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపల్ పరిధిలోని విలీన గ్రామాలైన క్యాసారం, ముట్రాజ్పల్లి, సంగాపూర్ గ్రామాల్లో యూజీడీ అంశంపై మునిసిపల్ పాలకవర్గం రూ.40కోట్ల నిధులు కావాలని మునిసిపాలిటీలో తీర్మానం చేసి గత ప్రభుత్వానికి అంచనాను పంపించారు. ఈ క్రమంలో ఎన్నికలు రావడంతో తీర్మానాన్ని పట్టించుకోలేదు. దీంతో విలీన గ్రామాల్లో యూజీడీ నిర్మాణంపై నీలినీడలు అలుముకున్నాయి. ఇటు కాంట్రాక్టర్కు రావాల్సిన బిల్లులకు సంబంధించి ఎలాంటి స్పందన లేకపోవడంతో యూజీడీ నిర్మాణం, కొనసాగింపుపై గ్రహణం పట్టుకుందని చెప్పవచ్చు.

పట్టణ పరిశుభ్రతపై దృష్టి

- మున్సిపల్ కమిషనర్ నరసయ్య

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో మురికి కాల్వలను పరిశీలించి మురికిని తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దృష్టిలో పెట్టుకొని పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దెబ్బతిన్న చోట మరమ్మతులు చేయిస్తామని ఆయన తెలిపారు. వివేకానంద చౌరస్తా పిడిచెడు రోడ్డులో పలు మురికి కాల్వలను శుభ్రం చేయించారు. ప్రజలు సైతం సహకరించాలని ఆయన తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మురికి కాల్వల సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకెళ్లాలని ఆయన చెప్పారు. ప్రజలు తమ ఇంటి ముందు వర్షం నీరు నిలువకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. వర్షం నీరు నిలిచినట్లయితే దోమలు ఈగలు వారి సీజన్ వర్షం నీరు నిలిచినట్లయితే దోమలు ఈగలు వాలి సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ ఏఈ ఈ కిష్టన్న, మున్సిపల్ ఎస్సై శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ప్రక్రియపై సూపర్వైజర్లకు శిక్షణ

- జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో గల నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు మొదటి విడత శిక్షణ తరగతులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో సిద్ధిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలు మెదక్ పార్లమెంటు పరిధిలోకి గల కౌంటింగ్ కేంద్రం నర్సాపూర్ బివిఆర్ ఐటి కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం, హుస్నాబాద్ నియోజకవర్గం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కౌంటింగ్ సూపర్వైజర్లు 79 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లను 80 మంది మొత్తం 159 మందిని నియమించినట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో జిల్లా మాస్టర్ ట్రైనర్ అధికారి అయోధ్య రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌంటింగ్ ప్రక్రియ గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....లోక్సభ పోలింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించినందుకు అందరిని అభినందించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ సెంటర్లలో కౌంటర్లవారీగా ప్రతి సూపర్వైజర్ మిషన్లలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా నియోజకవర్గ ఏఆర్ఓను మాత్రమే సంప్రదించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో నిర్వహణలో సూపర్వైజర్ల పాత్ర కీలకం కౌంటింగ్ ప్రక్రియ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ సైతం ఎటువంటి పొరపాట్లు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, బన్సీలాల్, జిల్లా ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ (డిపిఓ), దేవకీదేవి, జిల్లా మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంచుతాయి

- దేశబోయిని నర్సింహులు

నవ తెలంగాణ-కొండపాక



క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు అన్నారు. గురువారం కొండపాక మండల కేంద్రంలో జిల్లా యువజన సంక్షేమ మరియు క్రీడల శాఖ సహకారంతో అథిలేటిక్స్ లో ఉచిత వేసవి క్రీడా శిబిరంను ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మానసికోల్లాసం, శారీరక ఎదుగదల ఎంతో అవసరమని ప్రస్తుత సమాజంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు బాలలు గొప్ప ఆశయం ఏర్పకొని సాధన దిశలో ప్రయాణించాలని చెడు అలవాట్లకు లోనుకావద్దని చిన్నచిన్న విషయాలకు క్రుంగిపోయి ఆత్మహత్యలకు పలుపడవద్దన్నారు. అథిలేటిక్స్ వేసవి శిబిరంలో మెలకువలు నేర్చుకొని పరిణితి సాధించి జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ సింగాటం నిశాంక్, క్రాడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాది చేతల ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం

- మున్సిపల్ మాజీచైర్మన్ గాడి పల్లి భాస్కర్

నవతెలంగాణ- గజ్వేల్



మాది చేతల ప్రభుత్వమని, ప్రజా ప్రభుత్వమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. గురువారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని దీంతో ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని రైతు సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర సన్నబడ్లకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన బి ఆర్ఎస్, బీజేపీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో 50 ఏళ్ల అభివృద్ధి జరిగిందని గొప్పలు చెప్పే నాయకుల అవినీతి భూకబ్జాలు నియోజకవర్గ ప్రజలకు తెలుసని ఆయన గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఘాటుగా విమర్శించారు. ఇంద్ర పార్క్ చౌరస్తా నుంచి కోట మైసమ్మ వరకు రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరితే మాజీ మంత్రి హరీష్ రావు, తమ మాటలు పట్టించుకోలేదన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో నష్టపోయిన బాధితులను ఆదుకుంటామన్నారు. పార్టీలో గుర్తింపు లేకపోవడంతోనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరుతున్నారని పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్నారు. ఇప్పటికే పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని గాడి పల్లి భాస్కర్ తెలిపారు. ప్రభుత్వంపై దుష్ప్రచారాలు మాని సీఎం రేవంత్ రెడ్డి పాలనకు సహకరించాలన్నారు.

యాదవుల ఆశలు ఆవిరి చేస్తున్న ప్రభుత్వం

- ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి

నవ తెలంగాణ-గజ్వేల్



యాదవుల ఆశలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆవిరి చేస్తుందని ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమ యాదవులు గొర్రెల యూనిట్ల కోసం డబ్బులు చెల్లించినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టలేదన్నారు. గత ప్రభుత్వంలో యాదవులకు ఆర్థికంగా సామాజికంగా కేసీఆర్ పెద్దపీట వేస్తూ ముందుకు వచ్చారన్నారు. గొర్రెల యూనిట్ల పథకం కాంగ్రెస్ ప్రభుత్వంలో సన్నగిల్లి పోయిందన్నారు. ఒక్కొక్క యూనిట్ ద్వారా ఇరవై ఒక్క గొర్రెలను గత ప్రభుత్వం మంజూరు చేసి పంపిణీ చేసిందన్నారు. యాదవుల పట్ల ప్రభుత్వంకు చిత్తశుద్ధి లేదన్నారు. గొర్రెల యూనిట్లు పంపిణీ చేస్తే యాదవులు ఆర్థికంగా సామాజికంగా బాగుపడతారని ఆయన అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన కోరారు. అన్ని సామాజిక వర్గాలను కాంగ్రెస్ అణచివేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి కేవలం మాటలకు పరిమితం అయినట్లు ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలలో ఒక బస్సు ప్రయాణం మిగతా ఐదు గ్యారంటీలు ఎక్కడ అమలు చేశారని ఆయన ప్రశ్నించారు. తులం బంగారం, మహిళలకు. రు 2500, పెన్షన్ పెంపు రూ. 4000. ఎక్కడ ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ రెడ్డి, ప్రశాంత్

నవ తెలంగాణ-సిద్దిపేట

రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజురీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలనీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్, ప్రశాంత్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 6 సంవత్సరాల నుంచి రూ.7,200 కోట్లు బకాయిలు విడుదల చేయలేదని, నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ విడుదల చేయలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కోర్సులు పూర్తిచేసి, ప్రవేశ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించే సమయం వస్తోందనీ, విద్యార్థులు ఒక కళాశాల నుంచి మరొక కోర్సులోకి వెళ్లాలంటే సర్టిఫికేట్ అవసరమని, ప్రవేట్ విద్యాసంస్థలు వారి స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ రాలేదని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా దగ్గర పెట్టుకుని వేధింపులు చేస్తున్న పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి పూర్తిస్థాయిలో ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ విడుదల చేసి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అనేక విద్యాసంస్థలు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై మాత్రమే ఆధారపడి పనిచేస్తున్నాయని, అందులో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. తక్షణమే బకాయిలను చెల్లించాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఘనంగా ఎండ్ల బండ్ల ఊరేగింపు

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని వరదరాజ్ పూర్ గ్రామంలో వరదరాజుల స్వామి బ్రహ్మోత్స వాలు గత రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం పౌర్ణమి, ఉ.చందనగోష్టి, కంచి గరుడ సేవా అనంతరం ఎండ్ల బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ ఎండ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమానికి చూట్టూ ప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ , మండల కో-ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, తాజా మాజీ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, ఆలయ పూజరులు వరదచార్యులు, వేణుగోపాల చారి, ఎర్రవల్లి తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, నాయకులు జి.వెకట్ రెడ్డి, హన్మంతరెడ్డి, వెంకటేష్ గౌడ్, రాంరెడ్డి, సంతోష్ రెడ్డి, మత్రం నర్సింలు, డీలర్ కిష్టయ్య, అంతని ప్రభాకర్, బాబి, శ్రీశైలం, రాంమోహన్ రెడ్డి, అవులకాడి పరుశురాం.గీసు మల్లేశం, వరదరాజుపూర్, ఎర్రవల్లి గ్రామస్థులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సమాజ మార్పునకు బుద్ధుని బోధనలు అవసరం

- జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

మతం ముసుగులో కొనసాగుతున్నటువంటి ప్రస్తుత వ్యవస్థను మార్చడానికి బుద్ధుని బోధనలు ఎంతో అవసరమని జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ అన్నారు. బుద్ధుని 2587వ జయంతి వేడుకలను హుస్నాబాద్లోని విద్యావాణి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బుద్ధుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ మనుషులందరూ సమానమే అనే మహోన్నత ఆశయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కోరికల బారిన చిక్కి దుఃఖం వైపు మనిషి పయనించకుండా ప్రకృతి నియమావలికి అనుగుణంగా జీవించాలని, బోధించిన ఆ మహనీయుని బోధనలు నేటికీ ఏనాటికైనా ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ బాధ్యులు వడ్డేపల్లి మల్లేశం, ఇల్లెందుల లక్ష్మణ్ గౌడ్, పొన్నాల ఫ్రాన్సిస్, నాంపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT KHAMMAM
EP.NO. 11 OF 2019 IN ARB.NO. 2 OF 2016

Between :
M/s. Margadarsi Chit Fund Pvt., Ltd., Khammam Branch, H.No.11-4-16 & 17, Sri Harsha complex,Wyra Road, Khammam, Rep by its Chief Manager-II and Foreman Sri P.Hanumantha Rao, S/o Suryanarayana A/a. 65Yrs. R/o. Khammam.
... Decree Holder

AND

SRI T. RAMBABU & Others
... Judgement Debtors

To,
Sri. **Battu Padmabai** D/o. Panthulu, A/a. 53 yrs., Occ: Health Supervisior, Primary Health Centre, Nangunoor [PO&MDL], Siddipet District.
... Judgement Debtors 04

WHEREAS the above Decree Holder/Plaintiff filed the E.P. for recovery of money of Rs. 1,07,520/- against you and others and whereas the above E.P.No.11 of 2019 is posted to dated. **10.06.2024** for your appearnce.

Take notice that, in default of your appearance either in person or through Council, before The Hon'ble Principal Junior Civil Judge Court, at Khammam on the above said date at **10:30 AM.,** the matter will be determined by setting you exparte.

(Order of the Court)

G. MADHAVA RAO
ADVOCATE FOR D.HR.
KHAMMAM

నవతెలంగాణ

4

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 24 మే 2024 | www.navatelangana.com

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి



నవతెలంగాణ-కోహెడ

క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్‌రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డాక్టర్ పీఆర్ఆర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విన్నర్ ప్రైజ్ మనీ రూ. 30 వేలు, రన్నర్ ప్రైజ్ మనీ రూ.20 వేలు, విన్నర్ ట్రోఫీ, రన్నర్ ట్రోఫీ, మ్యాన్ ఆఫ్ ద సిరీస్, ప్రతి మ్యాచ్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే బస్వాపూర్, కుందనవానిపల్లి ఇరుజట్లకు టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ యాద అశోక్, భైరినేని సుకుమార్‌రావు, మాజీ వార్డు సభ్యులు కందాల వెంకటేష్, నాయకులు పెసరు సుధాకర్, మైపాల్‌రెడ్డి, మహేష్, ఆర్గనైజర్‌లు తాడెం మహేష్, బండ రాజమౌళి, జాలిగాం లింగం, యాద చిన్న అశోక్, ఉపేందర్, శరత్, శేఖర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పురస్కారానికి నారోజు శంకరాచారి

26న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రధానం



నవతెలంగాణ-బెజ్జంకి

విశ్వకర్మ పురస్కారానికి మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామానికి చెందిన ప్రభుత్వోపాధ్యాయుడు, మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారోజు శంకరాచారి ఎంపికైనట్టు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ నిర్వాహకులు పురస్కారం ప్రధానం చేయనున్నట్టు శంకరాచారి తెలిపారు.పురస్కారానికి ఎంపికైన శంకరా చారిని మండలంలోని అయా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ -నంగునూరు





ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నేటి నుంచి జూన్ 3 వరకు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కిషన్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నంగునూరు జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదివే విద్యార్థులు 24 మంది, అక్కెనపల్లి మోడల్ స్కూల్ నుండి 21 మంది, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నర్మెట నుండి 12 మంది హాజరవుతారని చెప్పారు. మొత్తం ప్రథమ సంవత్సరంలో 57 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షల రాయనున్నట్టు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో నంగునూరు జూనియర్ కళాశాల నుండి ఐదుగురు, అక్కెనపల్లి మోడల్ స్కూల్ నుండి ఒకరు, మొత్తం ఆరుగురు విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఉదయం 8 గంటలకు పరీక్ష కేంద్రానికి సమయానుకూలంగా చేరుకోవాలని తెలిపారు. పరీక్ష సమయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందన్నారు. ద్వితీయ సంవత్సరంలో పరీక్ష రాసే విద్యార్థులు మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి 5:30 వరకు సమయం ఉంటుందన్నారు. విద్యార్థులు పరీక్ష హాల్‌కు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు సెల్ ఫోన్లు తేకూడదని సూచించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు.

చిటుక వ్యాధి నివారణకు టీకాలు

నవతెలంగాణ-మద్దూరు



గొర్రెలు మేకలకు చిటుక వ్యాధి నివారణకు టీకాలు వేయించుకోవాలని మద్దూరు పశు వైద్య అధికారి హరికృష్ణ కోరారు. మండల కేంద్రంలో గొర్రెలు 1625 మేకలు 482 లకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు .ఈ టీకాల వలన జీవలు వ్యాధి బారిన పడకుండా ముందు జాగ్రత్తగా వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరికిషన్, పర్వయ్య వి ఎల్ ఓ , నవిన్ వి ఏ , రాజు ఓ ఎస్ గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

రాకేష్ రెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల



వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోసం గురువారం చేర్యాల పట్టణంలోని నాలుగో వార్డు పరిధిలో మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూపారాణి-శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎల్లారెడ్డిపేట జడ్పిటిసి చీటి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యాధికుడు ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపితే పట్టభద్రుల గొంతుకై తగిన న్యాయం చేస్తారని తెలిపారు. మిగిలిన అందరూ అభ్యర్థులలో రాకేష్ రెడ్డి ఏలాంటి మచ్చలేని వ్యక్తి అని, ఆశీర్వదించి చట్టసభలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి పేట ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, ప్యాక్స్ చైర్మన్ గుండాల కృష్ణారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ జబ్బర్, మాజీ ఏఎంసీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నమిలి గుండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

త్రాగు నీటి కొరతను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

బోరు బావిని తవ్వించి బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని శివారు వెంకటాపూర్ గ్రామంలో నాలుగు, ఐదు వార్డులలో త్రాగు నీళ్ల లేక ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారు. చేసేదేమి లేక నిరుత్సాహానికి గురైన గ్రామస్థులు సమస్యను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య దృష్టి తీసుకెళ్లారు. వెంటనే స్పదించిన ఆయన గ్రామస్థుల నీటి కష్టాలు తీర్చడానికి గురువారం పాత బోరును ప్రెస్సింగ్ చేసి మరమత్తులను చేయించాడు. ఈ కార్యక్రమంలో మాజీ నాలుగో వార్డు సభ్యులు పుట్ట మహిపాల్,పుట్ట యేసు, బొక్కి పర్వతాలు, పుట్ట కిష్టయ్య అంజయ్య, రాయుడు, పుట్ట కిష్టయ్య, మహిళలు, కాలనీ ప్రజలు, తదితరులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-బెజ్జంకి



మండలంలోని బెజ్జంకి, బేగంపేట, కల్లేపల్లి, రేగులపల్లి, గుగ్గీల్ల, తోటపల్లి, వడ్లూర్, దాచారం,గూడెం గ్రామాల్లో నేడు ఉ.7 గం. నుంచి 11 గం. వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ మణిక్యాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.శనిగరం 132/33 కేవీ సబ్ స్టేషన్ యందు మరమ్మతు పనుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

పదవీకాలం ముగిసినా.. ప్రజలతోనే..

- అందుబాటులో ఉంటూ ఆదర్శంగా మాజీ సర్పంచులు

నవతెలంగాణ-బెజ్జంకి

పదవి కాలం ముగిసినా..నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కరానికి మండలంలోని పలువురు మాజీ సర్పంచులు నేటికి కృషి చేస్తునే ఉన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గత ఐదేండ్లుగా సర్పంచులుగా కొనసాగి చిత్తశుద్ధిలో గ్రామాలాభివృద్ధికి తోడ్పాటు అందించి ప్రజల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. పదవి కాలం తర్వాత గ్రామాల్లో పరిపాలన బాధ్యతలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రజల్లో ఉంటూ నేటికి మాజీ సర్పంచులు సేవ చేయడాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. ఎవరి స్వార్థ ప్రయోజనాల కోసం వారే పాటుపడుతున్న ఈ రోజుల్లో ఓట్లేసి ఎన్నుకున్న ప్రజలను మరువకుండా ప్రజా సమస్యలను పలువురు మాజీ సర్పంచులు తమ సమస్యలుగా భావించి పరిష్కారానికి కృషి చేయడం ప్రశంసనీయం. మండలంలోని పలువురు సర్పంచులు బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నిత్యం ప్రజా సేవలో ఉండేవారని అయా గ్రామాల గ్రామస్తులు చెబుతున్నారు. ఏ సమస్య వచ్చినా..సర్పంచులను కలవగానే పరిష్కారానికి కృషి చేసేవారని గుర్తు చేస్తున్నారు.

అభివృద్ధిలో అయా గ్రామాల ముందడుగు

ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామాలాభివృద్దే ద్యేయంగా మండలంలోని పలువురు సర్పంచులు కృషి చేశారు.రేగులపల్లి, చీలాపూర్, గుండారం, కల్లేపల్లి, లక్ష్మీపూర్, గుగ్గీల్ల, పెరుకబండ, దాచారం, బెజ్జంకి క్రాసింగ్ గ్రామాలు అభివద్ధిలో ముందుకు సాగాయి. అయా గ్రామాల్లోని వార్డుల్లో పూర్తి స్థాయిలో సీసీరోడ్లు, మురికి కాల్వలు నిర్మించారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా సాగుతోంది. స్మశానవాటిక, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాగణం నిర్మించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేయడంతో అయా గ్రామస్తుల మనస్సుల్లో చేరగని స్థానాన్ని పదిలం చేసుకున్నారు.

ప్రజలకే ప్రథమ ప్రాధాన్యత

- జెల్లా ఐలయ్య, మాజీ సర్పంచ్, రేగులపల్లి.

ప్రజలు ఓట్లేసి ఎన్నుకుని గౌరవప్రదమైన పదవిలో కొనసాగే భాగ్యాన్ని కల్పించారు.ప్రతి సర్పంచుకు ప్రజలే ప్రథమ ప్రాధాన్యత.కుటుంబంలో తలెత్తే



సమస్యలే ప్రజల్లో తలెత్తుతాయి.కుటుంబ సమస్యలను పరిష్కరించుకునే విధానంలోనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం కర్తవ్యంగా బావించాను.యాదవ్ సంక్షేమానికి సుమారు రూ.30 లక్షలతో గొర్ల షెడ్ల నిర్మాణం చేపట్టాము.డిల్లీ కేంద్ర ప్రభుత్వ శిక్షణాధికారులు వారం రోజులు




గ్రామంలో విడిది చేసి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో సందర్శించి పరిశీలించారు.ప్రభుత్వం ఉత్తమ గ్రామ పంచాయతీగా అందించిన పురస్కారంతో పాటు మరో మూడు ఉత్తమ సర్పంచ్ పురస్కారాలు రేగుపల్లి గ్రామాన్ని వరించాయి.పదవి ఉన్న లేకున్నా ప్రజల కోసం పని చేయడం సంతృప్తినిస్తుంది.

తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్న ధనలక్ష్మి రైస్ మిల్

- ఒక బస్తాకు రెండు కిలోలు ఎక్కువ తూకం వేయాల్సిందే
- రైస్ మిల్ వద్ద ఆందోళనకు దిగిన రైతులు

నవ తెలంగాణ - కొండపాక

తరుగు, తాలు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్న రైస్ మిల్లుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. కుకునూరుపల్లి మండల కేంద్రంలో నెలకొల్పిన ధనలక్ష్మి రైస్ మిల్ యజమానులు రైతులను నిలువ దోపిడీ చేస్తూ నానా ఇబ్బందులకు గురి చేస్తుండడంతో గురువారం రోజున తిప్పారం గ్రామానికి చెందిన రైతులు రైస్ మిల్లు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. రైతులు ఆరు కాలం కష్టపడి తాము పండించిన ధాన్యం ప్రభుత్వం ద్వారా రైస్ మిల్లర్లకు విక్రయిస్తున్నారు. రైతులు గ్రామంలో తూకం వేసి లారీల ద్వారా రైస్ మిల్‌కు ధాన్యం పంపించగా అక్కడ పనిచేసే సిబ్బంది ధాన్యం బస్తాల్లో తాలు, తూకంలో తరుగు వస్తుందని చెబుతూ లారీల నుంచి ధాన్యం తీసుకోక నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అయితే తిప్పారం గ్రామానికి చెందిన రైతులు ఒక బస్తాకు 42 కిలోల 300 గ్రాములు వరి ధాన్యాన్ని తూకం వేసి పంపించిన రైస్ మిల్లులో పనిచేసే సిబ్బంది నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో ఆగ్రహించిన రైతులు రైస్ మిల్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టి రైస్ మిల్లులో పనిచేస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి చేరుకున్న రైస్ మిల్ యజమానులు రైతులతో మాట్లాడి వారికి నచ్చచెప్పి ఇక నుంచి రైతులకు ఇబ్బంది జరగకుండా చూసుకుంటామని రైతులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

- పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలి
- చట్టంలో పొందుపర్చిన అంశాలను విస్మరిస్తున్న అధికారులు
- వ్యకాస జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ పరిధిలో ఉపాధి హామీ ప్రాంతాలలో జరుగుతున్న పనులను పరిశీలించి, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంకట మావో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. చట్టంలో పొందుపరిచిన అంశాలను అధికారులు విస్మరించి కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలకు చట్ట ప్రకారం పనిచేసిన 15 రోజులలో రావాల్సిన కూలి డబ్బులు చెల్లించడం లేదని, రోజు కూలి ప్రభుత్వం రూ. 300 నిర్ణయించినప్పటికీ వారికి కేటాయించే కూలి డబ్బులు కేవలం వంద రూపాయల లోపే వస్తున్నాయని, పని ప్రదేశాలలో ఎలాంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. పనిముట్లను ప్రభుత్వం ఇవ్వడం లేదని, టెంటు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ సౌకర్యాలను కల్పించడం లేదన్నారు. గడ్డపార సాన పట్టినందుకు రూ. 200 లు అవుతున్నాయని ప్రభుత్వం ఇందుకు ఇచ్చే డబ్బులు కేవలం రూ. 20 మాత్రమేనని, ఏప్రిల్, మే ఎండాకాలం లో పనిచేసే కూలీలకు సమ్మర్ అలవెన్స్, పే స్లిప్పులు ఇవ్వడం లేదని అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల కనుగుణంగా కూలి రేటును రూ. 600 పెంచాలని, ప్రతీ జాబ్ కార్డు గల కుటుంబానికి రెండు వందల పని దినాలు కల్పించాలని, ఇవేవీ కూలీలకు ప్రభుత్వం కల్పించకుండా కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీపనులలో ఎదురవుతున్న సమస్యలన్నిటిని పరిష్కరించి కూలీలకు న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీల పట్ల పెద్ద ఎత్తున నిర్లక్ష్యం వహించారని అదే ధోరణి ఈ ప్రభుత్వం వహిస్తే వ్యవసాయ కూలీల అందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాలు మారినా కూలీల బతుకుల్లో మార్పు తేవడం లేదని, కూలీలు ఐక్యంగా పోరాడితేనే మార్పు వస్తుందని వ్యవసాయ కూలీలందరూ హక్కుల కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుండ్ర రవీందర్, కూలీలు ఆంజనేయులు, కీసరి స్వామి, గుంటి రాజమల్లు అంజిరెడ్డి, సుంచు కళావతి, అండాలు, వెంకటవ్వ పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలుని కల్యాణం

వర్గల్ ఆధ్యాత్మిక పరిమళం

ఘనంగా స్వామివారి కల్యాణం

నవతెలంగాణ-వర్గల్



భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల జయ జయధ్వనాల మధ్య వర్గల్ వేణుగోపాలుని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రుక్మిణీ, సత్యభామలను స్వామివారు పరిణయమాడే మహోత్సవ ఘట్టం బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం రాత్రి ఆవిష్కృతమైంది. ఆలయం ఎదురుగా ఉన్న కల్యాణ మండపంలో రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వేణుగోపాలుని కళ్యాణ వేడుక అర్ధరాత్రి వరకు కొనసాగింది. కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారికి అమ్మవార్లకు ఎదుర్కోలు నిర్వహించారు. స్వామివారికి యజ్ఞోపవిత ధారణ చేశారు సుముహూర్త వేళ స్వామి వారు రుక్మిణి సత్యభామ అమ్మవార్ల మెడలో మంగళ సూత్రధారణ చేశారు. కల్యాణోత్సవాన్ని తిలకించిన భక్తులు పరవశించిపోయారు. కల్యాణ వేదికపై స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని కట్న కానుకలు సమర్పించారు కళ్యాణ వేడుకతో వర్గల్ లో ఆధ్యాత్మికత వెల్లివిరిస్తుంది.

చౌదర్ పల్లిలో ఘనంగా దుబ్బరాజేశ్వర కళ్యాణం

నవ తెలంగాణ- దుబ్బాక



అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లిలో వెలసిన శ్రీ పార్వతి సహిత దుబ్బరాజేశ్వర స్వామి కళ్యాణం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.కళ్యాణ ఘట్టం ఆద్యంతం భక్తులను అలరించింది.అనంతరం చండీ హవనం నిర్వహించారు. శుక్రవారం స్వామివారి రథోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ వంశపారంపర్య అర్చకులు టీ.దుబ్బరాజం శర్మ తెలిపారు.

సాధారణ ప్రసవాలు, ఓపీ సంఖ్యను పెంచాలి

జిల్లా వైద్యాధికారి పీ.శ్రీనివాస్

నవ తెలంగాణ- దుబ్బాక

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేలా సిబ్బంది పనిచేయాలని, సాధారణ ప్రసవాలు, ఓపీ సంఖ్యను పెంచాలని సిద్దిపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు.గురువారం దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వినోద్ బాబ్జితో కలిసి డీఎంహెచ్‌ఓ పీ.శ్రీనివాస్ సందర్శించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలు పనితీరును రికార్డులను ఆయన పరిశీలించారు. వారు మాట్లాడుతూ, 12 వారాల లోపు గర్భిణీ స్త్రీల నమోదు, ఆన్‌లైన్ ద్వారా ఎంసీఎచ్ పోర్టల్‌లో నమోదు, ప్రతి నెల గర్భిణీ స్త్రీకి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని స్పష్టం చేశారు. ఐపీ, ఓపీ, రోగుల సంఖ్యను పెంచాలని, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులపైన అవగాహన కల్పించాలన్నారు. అన్ని ఆరోగ్య కార్యక్రమాల పనితీరును మెరుగుపరుచుకోవాలని, మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని,అలాగే దీర్ఘకాలిక వ్యాధుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ హిమబిందుకు సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ఓఆర్ఎస్, ఐవీ ఫ్లూయిడ్స్



అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దోమల ద్వారా వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపైన ప్రజలకు అవగాహన కల్పించాలని, ఏబీహెచ్‌ఏ కార్డుల రిజిస్ట్రేషన్ సంఖ్యను పెంచాలని ఆదేశించారు. సమయపాలన పాటించాలని పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట సీసీ డేనియల్, పీహెచ్‌సీ స్టాఫ్ నర్స్ ఝాన్సీ, ల్యాబ్ టెక్నీషియన్ రమ్య, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు..

మెదక్‌లో బీజేపీ విజయం తథ్యం

బీజేపీ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి


నవతెలంగాణ-మర్కుక్



మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు భారీ మెజారిటీతో గెలుపొందడం తథ్యమని బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ బీజేపీ వైపు ఉన్నారని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీకి ఓటు వేశారని అత్యధిక మెజార్టీతో రఘున్న గెలుపొందడం ఖాయమన్నారు. ముచ్చటగా మూడవసారి ప్రదాన మంత్రి మోడి నాయకత్వంలో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అశాభావం వ్యక్తం చేశారు.

కనువిప్పు కళాజాత


నవతెలంగాణ-మర్కుక్ /ములుగు



గ్రామాలలో గుట్కా గంజాయి వంటి మత్తు పదార్థాలకు అమ్మతే చట్టపరమైన చర్యలు తప్పవని ములుగు ఎస్ఐ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాత్రి మండల ములుగు మండల పరిధిలోని బండమైలారం గ్రామంలో సిద్దిపేట పోలీసు కమిషనర్ అధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దని, ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు, ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తమవిధిగా హెల్మెట్ ధరించాలన్నారు. గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని, నగదు పారితోషికం ఇస్తామన్నారు. వాట్స్‌అప్ లలో అనుమానాస్పదంగా వచ్చే బ్లూ కలర్ మెసేజ్లను క్లిక్ చేయకూడదు సైబర్ నేరం జరిగిన వెంటనే %చీజక్మూ%. పోర్టల్ (%షుషు.ఎువవతీఎతీఱఎవ.స్రశీజ.ఱఅ%) లో ఫిర్యాదు చేయడం బాధితులకు ఉన్న ఒకే ఒక గొప్ప ఆయుధం. టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100 కాల్ చేయండని,తదితర అంశాల పై ఎల్ఈడి స్క్రీన్ వీడియో , ఆడియో ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసు కళాబృందం సభ్యులు బాల్ నర్స్, రాజు, రవీందర్, తిరుమల్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు యాదగిరి, గ్రామస్థులు, తదితరులున్నారు.

విగ్రహానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-బెజ్జంకి




మండల కేంద్రంలో బుద్ధ విహార్ ఏర్పాటుకు స్థలం కేటాయిచాలని తహసిల్ యందు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి గురువారం స్థానికులు వినతిపత్రం అందజేశారు. స్వేచ్ఛ , సమానత్వం, సోదరభావం బోధించిన బుద్ధుడి వారసత్వాన్ని కొనసాగించేలా కృషి చేయాలని లింగాల సురేంష్, బాబు, అంజి, కొమురయ్య తహసిల్దారును కోరారు.

బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వజ్జపల్లి రాజు

నవ తెలంగాణ-మిరుదొడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా రైతులకు కొనుగోలు చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వజ్జపల్లి రాజు అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఏనాడు లేనివిధంగా ధాన్యం కొనుగోల్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేస్తున్న కృషిని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ఐదు రోజులలో డబ్బులను ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు అన్నదాతలు తిప్పి కొట్టాలన్నారు.

సమతా, కరుణ, ప్రజ్ఞ బుద్ధుని మార్గదర్శకాలు

నవ తెలంగాణ-రాయపోల్



సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం హేతుబద్ధమైన సత్యాన్ని ప్రబోధించే విలువలు గల సమసమాజం నిర్మాణం కోసం గౌతమ బుద్ధుడు మార్గదర్శకాలను సూచించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన్ ఉమర్ అన్నారు. గురువారం వైశాఖ పూర్ణిమ 2568 వ బుద్ధ జయంతి సందర్భంగా గౌతమ బుద్ధుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మతం అనేది శాస్త్రానికి మార్పుకు అనుగుణంగా ఉండాలన్నారు. నీతిని ప్రబోధించేదిగా ఉండాలి. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మానవీయ విలువలు కలిగినదిగా ఉండాలన్నారు.హేతువుకు బద్ధమై ఉండాలి. సమత,కరుణ, ప్రజ్ఞను ప్రబోధించిన మార్గదర్శకుడు బుద్ధుడు అన్నారు. అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుని మార్గంలో నడిచారన్నారు. గౌతమ బుద్ధుని మార్గంలో నేటి సమాజం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డిని కలిసిన కాంగ్రెస్ బహిష్కృత నేత అశోక్

నవ తెలంగాణ-మిరుదొడ్డి



టీపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి చిన్నారెడ్డిని అక్బర్‌పేట బొంపల్లి మండల కాంగ్రెస్ బహిష్కృత నేత గజ బింకర్ అశోక్ హైదరాబాదులోని ప్రగతి భవన్‌లో గురువారం కలిశారు. ఈ సందర్భంగా బహిష్కృత నేత గజ బింకర్ అశోక్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా పార్టీలో అంకితభావంగా పని చేశానని, మండలంలో అనేక సేవా కార్యక్రమాలు ఆయన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కోసం కృషి చేసినే తప్ప ఇతర పార్టీలకు పని చేయలేదని స్థానిక నేతలు తనపై నిరాధారణ ఆరోపణలు చేసిన విషయంపై టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ చిన్నారెడ్డికి వివరించినట్లు తెలిపారు దీనిపై చిన్నారెడ్డి స్పందిస్తూ ఈ సమస్య తన దృష్టికి రాలేదని దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పార్టీ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో సుండు మల్లయ్య కుమార్తె సుండు శిరీష అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలిసిందే. ఈ సమాచారం తెలుసుకున్న దాతృత్వ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గుండెల్లి అశోక్ యాదవ్ తన కమిటీ సభ్యులతో చర్చించి సంస్థ తరపున సుండు మల్లయ్య కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతృత్వ సేవా సంస్థ ఉపాధ్యక్షులు వేల్పుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి ఏటి ఆంజనేయులు, కోశాధికారి పోర్ల రాజు, కార్యవర్గ సభ్యులు వర్దోలు మల్లేశం, బస్వరాజు స్వామి, పంగ సంపత్, గ్రామస్తులు నూనె కుమార్ స్వామి, గుండె చిన్న గుండె యాదయ్య, సికె కిషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.